




Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక








మంగళవారం 27-01-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 231 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్


## రూ.26 వేలకే కారు అంటూ ఇన్‌స్టాలో పోస్ట్.. వ్యాపారి రోషన్ అరెస్ట్




## సీక్రెట్ వెపన్ పేరు బయటపెట్టిన ట్రంప్.. అది ఏం చేస్తుందో తెలిస్తే షాకే!




## రిపబ్లిక్ డే వేళ కలకలం.. 10 వేల కిలోల పేలుడు పదార్థాలు పట్టివేత




## మధ్యప్రాచ్యానికి మారిన భారత చమురు కొనుగోళ్లు




## 27న దేశవ్యాప్తంగా సమ్మెకు దిగనున్న బ్యాంకు ఉద్యోగులు




## బట్టతల వచ్చిందని భార్యకు విడాకులు..




## ఇన్ స్టాలో పరిచయం.. హోమ్ స్టేలో యువతిపై అత్యాచారం




# రాష్ట్ర ప్రజలే ప్రగతికి నిజమైన శిల్పులు

## గవర్నర్ అబ్దుల్ నజీర్





రాష్ట్ర ప్రజలే.. ప్రగతికి నిజమైన శిల్పులు అని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. సోమవారం తొలివారి అమరావతిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరగ్గా.. ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. శకటాల ప్రదర్శన తర్వాత.. గవర్నర్ ప్రసంగిస్తూ.. తొలిసారి మన రాజధాని అమరావతిలో జాతీయజెండాను ఎగురవేయడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న వారితో ఈ శుభ క్షణాన్ని పంచుకోవడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు.

**ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్ర అభివృద్ధి:** రాష్ట్రానికి కొన్నేళ్లుగా స్పష్టమైన దిశ లేకపోవడంతో అభివృద్ధి నిలిచిపోయిందని, రాజధాని నిర్మాణం ఆగిపోవడంతో ఆర్థిక విశ్వాసం దెబ్బతిందన్నారు. ఇప్పుడిప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని గవర్నర్ పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతీ చర్య ప్రజల ఆకాంక్షలను తీర్చి వృద్ధిని పునరుద్ధరించేందుకేనని, ఆ ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయని గవర్నర్ తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల నిర్మాణాలు ముందుకు సాగుతున్నాయని, సంస్థలు బలం పుంజుకుంటున్నాయని, రాష్ట్రంలో ఉద్యోగాల కల్పన మొదలైందని, ప్రజల విశ్వాసం మళ్లీ స్థాపితమవుతోందన్నారు.

# తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

## మీడియా అక్రిడిటేషన్ నిబంధనల్లో సవరణలు


GOVERNMENT OF TELANGANA
ABSTRACT
GENERAL ADMINISTRATION (I&PR) DEPARTMENT
ORDER:
AMENDMENTS
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
CH. PRIYANKA
E.O.SPECIAL SECRETARY TO GOVERNMENT




న్యూస్ డెస్క్, 26 జనవరి (ఇది కద నిజం): తెలంగాణ ప్రభుత్వం మీడియా అక్రిడిటేషన్ రూల్స్–2025లో పలు కీలక సవరణలు చేస్తూ సోమవారం తాజాగా జీవో నెం.103ను విడుదల చేసింది. ఈ సవరణల ద్వారా అక్రిడిటేషన్ల కేటాయింపులో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు మరికొన్ని నిబంధనలల్లో ప్రభుత్వం మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇక మీడియా యాజమాన్యాలు డెస్క్ జర్నలిస్టుల విభాగంలో కనీసం 33 శాతం మహిళలకు అవకాశం కల్పించడాన్ని తప్పనిసరి చేసింది. అక్రిడిటేషన్ కోటాలో కూడా మహిళా జర్నలిస్టులకు ఫస్ట్ ప్రియారిటీ ఇవ్వాలని స్పష్టం చేసింది. 2.5 లక్షల కంటే ఎక్కువ సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు, 1.50 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న మండలాల్లో అదనంగా ఒక అక్రిడిటేషన్ కార్డు కేటాయించనున్నారు. 2.5 లక్షల సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు స్పోర్ట్స్, కల్చర్, ఫిలిం విభాగాల్లో రాష్ట్ర స్థాయిలో ఒక్కో అదనపు అక్రిడిటేషన్ కార్డును సర్కార్ మంజూరు చేసింది. అదేవిధంగా 75 వేల నుంచి 2.5 లక్షల లోపు సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు స్పోర్ట్స్, కల్చర్, ఫిలిం విభాగాల్లో ఏదో ఒకదానిలో రాష్ట్ర స్థాయిలో ఒక అదనపు కార్డును ఇవ్వనున్నారు.

# రిపబ్లిక్ డే పరేడ్‌లో ఆపరేషన్ సిందూర్ శకటం ప్రదర్శన.. ఆసక్తిగా తిలకించిన వీక్షకులు




న్యూస్ డెస్క్, 26 జనవరి (ఇది కద నిజం): 77వ గణతంత్ర వేడుకలు న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన శకటాలతో పాటు కేంద్ర మంత్రిత్వ శాఖలకు చెందిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇందులో భాగంగా 'ఆపరేషన్ సిందూర్' విజయగాథను చాటిచెప్పే ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్ సెంటర్ శకతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 2025 ఏప్రిల్‌లో పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఈ ఆపరేషన్, కేవలం 88 గంటల్లోనే శత్రువును మోకాళ్లపైకి తెచ్చింది. సరిహద్దు ఆవల ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తూ, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టిన వైనాన్ని ఈ శకతం కళ్లకు కట్టింది.

గ్లాస్ కేసింగ్‌తో రూపొందించిన ఈ ఆపరేషన్ సెంటర్, భారత సాయుధ దళాల సమన్వయ శక్తిని, నాయకత్వ పటిమను చాటిచెప్పింది. ఈ ప్రదర్శనలో భారత రక్షణ రంగ స్వావలంబన స్పష్టంగా కనిపించింది. బ్రహ్మోస్ క్షిపణులు శత్రువు పై విరుచుకుపడగా, ఆకాశ్, ఎస్–400 వ్యవస్థలు 'సుదర్శన చక్రం'లా భారత గగనతలానికి రక్షణ కవచంగా నిలిచిన తీరును ప్రదర్శించారు. వీటితో పాటు స్వదేశీ సాంకేతికతతో తయారైన 'దివ్యాస్త్ర', 'శక్తిబాన్' వంటి సరికొత్త డ్రోన్ వ్యవస్థలు, స్వార్మ్ డ్రోన్?లు, అత్యాధునిక యుఏవీలు కర్తవ్య పథ్‌లో కదం తొక్కాయి. యుద్ధ తంత్రంలో సాంకేతికతను జోడించి భారత్ ఎంతటి పటిష్టమైన రక్షణ వ్యవస్థను నిర్మించుకుందో ఈ శకతం ప్రపంచానికి చాటి చెప్పింది.

## అమెరికాలోనూ భారత గణతంత్ర వేడుకల జోరు.. 5 రాష్ట్రాల్లో అధికారికంగా 'ఇండియా రిపబ్లిక్ డే'!




న్యూస్ డెస్క్, 26 జనవరి (ఇది కద నిజం): భారత 77 వ గణతంత్ర దినోత్సవ వేడకల జోరు అమెరికాలోనూ కొనసాగుతోంది. అలాస్కా, వాషింగ్టన్, నెబ్రాస్కా, సౌత్ డకోటా, ఒరెగాన్ వంటి రాష్ట్రాలు జనవరి 26, 2026ను అధికారికంగా 'రిపబ్లిక్ డే ఆఫ్ ఇండియా గా ప్రకటిస్తూ ప్రత్యేక ప్రొక్లమేషన్లు విడుదల చేశాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ సాధించిన ప్రగతిని గౌరవిస్తూ, ఆయా రాష్ట్రాల గవర్నర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 76 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ గౌరవం దక్కడం విశేషం.

# 'రైజింగ్ తెలంగాణ-2047'తో కొత్త అభివృద్ధి లక్ష్యాలు

- ☑ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గవర్నర్ ప్రసంగం
- ☑ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యంపై తెలంగాణ దృష్టి
- ☑ క్యూర్-ప్యూర్-రేర్ విధానంతో సమతుల్య పాలన
- ☑ రైతులకు రుణ విముక్తి, సన్నధాన్యం బోనస్‌తో ఊతం
- ☑ మహిళా సాధికారతకు 'ఇందిరా మహిళా శక్తి', మహాలక్ష్మి పథకాలు
- ☑ యువతకు ఉద్యోగాలు, స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఉపాధి
- ☑ ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవనం, మెట్రోతో హైదరాబాద్ రూపాంతరం

మిగతా 2 లో

న్యూస్ డెస్క్, 26 జనవరి (ఇది కద నిజం)

'రైజింగ్ తెలంగాణ–2047లో భాగంగా ప్రభుత్వం సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. సోమవారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ లో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ, తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న అద్భుత ప్రగతిని కొనియాడారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ.. అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.




## సముద్రంలో మునిగిన ఫెర్రీ

### 13 మంది జలసమాధి, వంద మందికి పైగా గల్లంతు




న్యూస్ డెస్క్, 26 జనవరి (ఇది కద నిజం): 300 మందికి పైగా ప్రయాణికులు, సిబ్బందితో వెళ్తున్న ఫెర్రీ సోమవారం తెల్లవారుజామున సముద్రంలో మునిగిపోయింది. ఈ దుర్ఘటన సౌత్ ఫిలిప్పీన్స్ లో వెలుగుచూసింది. ఫెర్రీ ప్రమాదంలో ఇప్పటివరకూ 13 మంది జలసమాధి అయినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు.

## విరిగిన జెండా కర్ర.. మంత్రి వాకిటి శ్రీహరికి తప్పిన ప్రమాదం




న్యూస్ డెస్క్, 26 జనవరి (ఇది కద నిజం): గణతంత్ర దినోత్సవ వేడుకల వేళ మంత్రి వాకిటి శ్రీహరి కి త్రుటిలో ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే.. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట్ జిల్లా మక్తల్ తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
మంగళవారం 27-01-2026

# స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలు నెరవేరాలి

- రాజేంద్రనగర్ సిపిఐ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ
- దేశంలో ఇంకా పేదరికం, నిరుద్యోగం కొనసాగుతుండటంపై నాయకుల ఆవేదన
- పాలకులు రాజ్యాంగ హక్కులను తుంగలో తొక్కుతున్నారు
- ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి పెట్టుబడిదారులకు మేలు చేస్తున్నారు
- సమ సమాజం కోసం కమ్యూనిస్టు పార్టీని ఆదరించాలని ప్రజలకు పిలుపు
- భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ ఆశయాల సాధనకు పోరాడాలని కన్యగారి నర్సింహ్మారెడ్డి పిలుపు




ఇది కద నిజం, రాజేంద్రనగర్: 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాజేంద్రనగర్ మండల సమితి మండల కార్యాలయం ఏఆర్ దేవరాజు భవన్ ముందు మరియు మైలార్ దేవరపల్లి చింతల్ మెట్ లో జాతీయ జెండాను ఎగిరేయడం జరిగింది. సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం సిపిఐ రాజేంద్రనగర్ కార్యాలయం ముందు జాతీయ జెండాను సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి రాష్ట్ర నాయకులు పుస్తకాలు నర్సింగ్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రచయిత కవి మన్నే మహాత్మారావు ఇరువురు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చి ఇన్నేళ్లు అవుతున్న నేటికీ దేశంలో పేదరికం, నిరుద్యోగం ఉపాధి లాంటి అవకాశాలు లేవని అన్నారు. భారత రాజ్యాంగం అమలుపరిచి నేటికీ 77 సంవత్సరాలు పూర్తయిన రాజ్యాంగ విలువలు, హక్కులు ప్రజలకు ఇంకా తెలియదన్నారు. దానికి గల కారణం నేటి పాలకులేనని విమర్శించారు. రాజ్యాంగంలో పొందుపరచబడిన కూడు గూడు గుడ్డ లాంటి హక్కులను నేటికీ భారతదేశంలో 80 శాతం మంది ప్రజలు నోచుకోలేదన్నారు. నేటి పాలకులు రాజ్యాంగంలో రచించబడిన హక్కులను చట్టాలను తుంగలో తొక్కి వారి యొక్క సొంత విధానాలను అమలుపరుస్తున్నార ని అన్నారు. మన పాలకులు పేద ప్రజలకు ఇవ్వవలసిన ప్రభుత్వ సంక్షేమపథకాలు వారికి కావలసిన బడా పెట్టుబడిదారులకు ధారా దత్తం చేస్తున్నారని ఇప్పటికైనా ప్రజలు గమనించి ఈ దేశాన్ని పాలించే హక్కు కమ్యూనిస్టులకే ఉన్నదని గుర్తించాలన్నారు. దేశ స్వతంత్ర ఉద్యమంలో ఏమాత్రం పాల్గొని పార్టీలు నాయకులు ఈరోజు దేశాన్ని పాలిస్తుంటే ఈ దేశ ప్రజలు దొంగల చేతికి తాళం ఇచ్చినట్లేనని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు కళ్ళు తెరిచి దేశంలోనూ రాష్ట్రంలోనూ సమ సమాజం కోసం ఎల్లవేళలా పోరాటాలు నిర్వహిస్తున్న కమ్యూనిస్టు పార్టీకి పరిపాలించే అవకాశాన్ని కల్పించాలన్నారు సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది వీరులు తమ ప్రాణాలను బలిపెట్టి దేశ స్వతంత్రాన్ని సాధించారని వారిలో భగత్ సింగ్ సుభాష్ చంద్రబోస్ లాంటివాళ్ళు మనకు స్ఫూర్తిదాయకమన్నారు వారి బాటలోనే నడుస్తూ సమ సమాజం కోసం పేదల రాజ్యం కోసం ఎర్ర జెండా పట్టుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి కార్యవర్గ సభ్యులు ఎంఏ రియాజ్ జిల్లా సమితి సభ్యులు జే ఆనంద్ గౌడ్ కన్యగారి లక్ష్మి గండిపేట్ స్వామి మండల సహాయ కార్యదర్శులు జె విజయనంద్ గౌడ్ ఎండి షఫీ సిపిఐ మండల కార్యాలయం కార్యదర్శి జి సత్యం మండల కౌన్సిల్ సభ్యులు సదానంద గౌడ్ సయ్యద్ కాజా పాండు మౌనిక రామచంద్రయ్య వాణి జ్యోతి శారద బుజ్జి మౌనిక పుష్ప శాంతమ్మ ఖలీల్ సాబీర్ హుస్సేన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపూర్‌లో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

- పాఠశాల విద్యార్థుల ఆటపాటల మధ్య జెండా ఆవిష్కరణ




ఇది కద నిజం,నిజాంపూర్: గ్రామ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు చేసిన దేశభక్తి ప్రదర్శనలు మరియు జెండా వందనం కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణతో కూడిన దేశభక్తిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతల గురించి విద్యార్థులకు వివరించారు. ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) దుర్గా ప్రసాద్ సార్ నేతృత్వంలో విద్యార్థులు క్రమశిక్షణతో కవాతు నిర్వహించి జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## రాష్ట్ర ప్రజలే ప్రగతికి నిజమైన శిల్పులు : గవర్నర్ అబ్దుల్ నజీర్

మొదటి పేజీ తరువాయి

స్వర్ణాంధ్ర -2047 కార్యాచరణను స్పష్టమైన దృష్టిలో కూటమి ప్రభుత్వం స్థిరపరిచిందని అభినందించారు. 2047 నాటికి ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే తమ ముందున్న లక్ష్యమని గవర్నర్ తెలిపారు. కాలానుగుణంగా పాలన మారాలన్నది ప్రభుత్వ సిద్ధాంతమని చెప్పారు.

**రాష్ట్ర పాలనలో టెక్నాలజీ కొత్తపుంతలు:** రాష్ట్ర పాలనలో టెక్నాలజీ కొత్తపుంతలు తొక్కుతోందని, ప్రస్తుతం మనముందున్న టెక్నాలజీతో క్షణాల్లో పాలన చేరేలా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని, స్వర్ణాంధ్ర -2047 సంకల్పంతో సమాన అవకాశాల సమాజాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. వాట్సప్ లోనే 119 ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చాయని గుర్తుచేశారు. రాష్ట్రంలో ప్రతీ పౌరుడికి గౌరవం, అవకాశాలు కల్పిస్తామని, అందరికీ న్యాయం చేస్తామని గవర్నర్ హామీ ఇచ్చారు. కలసికట్టుగా ఆరోగ్య, ఆనంద, సౌభాగ్య ఆంధ్రప్రదేశ్ ను.. ప్రతీ గ్రామం సుభిక్షంగా, ప్రతి పట్టణం చైతన్యవంతంగా, ప్రతి నగరం సుస్థిరంగా ఎదిగే నిర్మిద్దామని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. మన రాష్ట్రం డ్రోన్ ఆంధ్రప్రదేశ్ గా ఎదుగుతోందని, ఓర్వకల్లులో 300 ఎకరాల విస్తీర్ణంలో డ్రోన్ సిటీ నిర్మాణం జరుగుతోందని తెలిపారు.

**సుపరిపాలనకు గవర్నర్ 10 సూత్రాలు:** రాష్ట్రంలో సుపరిపాలనకు గవర్నర్ అబ్దుల్ నజీర్ 10 సూత్రాలను ప్రతిపాదించారు. పేదరికం లేని సమాజం, యువగళం లక్ష్యాలు, జనాభా నిర్వహణ - మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, ఇంధనం, అగ్రిటెక్, మౌలిక సదుపాయాలు, బ్రాండ్ ఏపీ, స్వచ్ఛాంధ్ర, స్మార్ట్ గవర్నెన్స్ లక్ష్యాలను వివరించారు. టెక్నాలజీ.. సేవలను వేగంగా, జీవనాన్ని మరింత సులభంగా మారుస్తోందన్నారు. దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ను అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని, స్పేస్ సిటీ ఏర్పాటుతో ఏపీని ఆవిష్కరణల కేంద్రంగా నిలబెడుతున్నామని వివరించారు.

**పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పథకాలు:** రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించడమే లక్ష్యంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నట్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ వివరించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ రూ.4వేలకు పెంచడం, ఆటో డ్రైవర్లకు రూ.436 కోట్లు, ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం, మహిళల కోసం ఉచిత బస్సు పథకం, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని వివరించారు. ట్రైబల్ వెల్ఫేర్ కింద రూ.8 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నామని, ఇమామ్, మౌజీలు, పాస్టర్లకు కూడా ఆర్థిక సహాయం అందిస్తున్నామని గవర్నర్ తెలిపారు.

# రూ.26 వేలకే కారు అంటూ ఇన్‌స్టాలో పోస్ట్.. వ్యాపారి రోషన్‌ను అరెస్ట్ చేసిన పోలీసుల

న్యూస్ డెస్క్, 26 జనవరి (ఇది కద నిజం): సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రకటనలు ఒక్కోసారి ఎంతటి ఉద్రిక్తతలకు దారితీస్తాయో చెప్పడానికి మేడ్చల్ జిల్లాలో జరిగిన ఓ ఘటన సాక్ష్యంగా నిలిచింది. వివరాల్లోకి వెళితే.. మల్లాపూర్ కు చెందిన రోషన్ అనే పాత కార్ల వ్యాపారి, తన వ్యాపారాన్ని ప్రమోట్ చేసుకునేందుకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ఆకర్షణీయమైన ప్రకటన ఇచ్చాడు. జస్ట్ రూ.26 వేలకే కారు అమ్ముతానని ఆ పోస్ట్‌లో పేర్కొన్నాడు. ప్రస్తుతం సెకండ్ హ్యాండ్ కార్లకు ఉన్న డిమాండ్ దృష్ట్యా, ఈ ప్రకటన కాస్తా నెట్టింట వైరల్ గా మారింది.

అయితే, అతి తక్కువ ధరకే కారు దొరుకుతుందన్న ఆశతో పరిసర ప్రాంతాల ప్రజలు, యువకులు భారీ సంఖ్యలో తెల్లవారుజామునే రోషన్ షోరూం వద్దకు చేరుకున్నారు. వందలాది మంది ఒక్కసారిగా రావడంతో ఆ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. తీరా షాపు తెరిచిన తర్వాత కార్ల గురించి అడగ్గా, 'కార్లు లేవు' అని వ్యాపారి సమాధానం ఇచ్చాడు. వ్యాపారి మాటలతో తీవ్ర ఆగ్రహానికి గురైన ప్రజలు తాము మోసపోయామని గ్రహించారు. గంటల తరబడి వేచి చూసిన తమను రోషన్ తప్పుదోవ పట్టించాడంటూ అక్కడున్న కార్లపై రాళ్లతో దాడి చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాధితుల ఫిర్యాదు మేరకు రోషన్‌పై కేసు నమోదు చేసి, అతడిని నాచారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# రిపబ్లిక్ డే వేళ కలకలం.. 10 వేల కిలోల పేలుడు పదార్థాలు పట్టివేత

న్యూస్ డెస్క్, 26 జనవరి (ఇది కద నిజం): రిపబ్లిక్ డే రోజున దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. రాజస్థాన్ ఏటీఎస్, స్థానిక పోలీసులు కలిసి చేసిన సంయుక్త ఆపరేషన్‌లో భారీ పేలుడు పదార్థాలు పట్టుబడటం ఒక్కసారిగా సంచలనం రేపింది. జైపూర్ దగ్గర ఉన్న అంబాబరి ప్రాంతంలోని ఒక గోదాంతోపాటు మరో ఇంటి ఆవరణలో దాచిన సుమారు 10 వేల కిలోల పేలుడు పదార్థాలను పట్టుకున్నారు. గణతంత్ర్య దినోత్సవ వేడుకలు, పరేడ్‌ల సమయంలో పెద్ద దాడులు చేయాలని ప్లాన్ చేసినట్లు అధికారులు అనుమానిస్తున్నారు.

ఈ ఘటనలో ఇప్పటికే నలుగురిని అరెస్ట్ చేయగా.. వారిలో ఒకరికి ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్నట్లు తేలింది. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా రెండు రోజుల నిఘా అనంతరం ఆదివారం రాత్రి ఈ దాడి చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్? సక్సెస్ కావడంతో దేశం పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకుందని రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ అన్నారు.

ఇక కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా పోలీస్ బృందాలను ప్రత్యేకంగా అభినందించారు. కేసును ఎన్ఐఏ విచారణ చేస్తోంది. ఈ ఘటనతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురికాగా.. జైపూర్, ఉదయ్‌పూర్ వంటి నగరాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయడమే కాకుండా.. దేశవ్యాప్తంగా రెడ్ అలర్ట్ ప్రకటించారు.

# బట్టతల వచ్చిందని భార్యకు విడాకులు..



న్యూస్ డెస్క్, 26 జనవరి (ఇది కద నిజం): బట్టతల ఉన్న అబ్బాయిలకు పెళ్లిళ్లవడం చాలా కష్టమని మనకి తెలుసు. మరి బట్టతల ఉన్న మహిళల పరిస్థితి ఏంటి? భార్యకు బట్టతల వచ్చిందని, ఆమెను మానసికంగా వేధించి ఆఖరికి విడాకులిచ్చి వదిలించుకున్నాడో భర్త. కనీసం బిడ్డను తన వద్ద ఉంచేందుకు కూడా కోర్టు అనుమతించకపోవడంతో.. ఆ భార్య వేదన వర్ణనాతీతంగా ఉంది. ఈ దారుణ ఘటన చైనాలో వెలుగుచూసింది.

అక్కడి మీడియాలో వెల్లడైన వివరాల ప్రకారం.. హెనాన్ ప్రావిన్సుకు చెందిన లీ (36) అనే మహిళకు పదహారేళ్ల క్రితం వివాహమయింది. అప్పటి నుంచి భర్త, పిల్లలు, కుటుంబమే ఆమె ప్రపంచం. వారికోసమే కష్టపడింది. రెండేళ్ల క్రితం విటిలిగో అన్ దీర్ఘకాలిక చర్మవ్యాధి సోకడంతో.. జుట్టు తెల్లబడి ఊడిపోయి.. బట్టతల వచ్చింది. జబ్బుతో బాధపడుతున్న భార్యకు ధైర్యం చెప్పి.. ట్రీట్మెంట్ చేయించాల్సిన భర్త.. ఆమెను అసహ్యించుకున్నాడు. ఆమె ఆరోగ్యంపై ఏమాత్రం శ్రద్ధ చూపించలేదు సరికదా.. ఆస్పత్రికి తీసుకెళ్లడం మాట అటుంచితే.. ట్రీట్మెంట్ కు కూడా సపోర్ట్ చేయలేదు. అలా జుట్టులేకుండా ఉండటం వల్ల బంధువులు, స్నేహితుల్లో తన పరువు పోతుందని ఫంక్షన్లకు కూడా తీసుకెళ్లడం మానేశాడు. ఆమెకు ట్రీట్మెంట్ ఇప్పించడం, అందుకయ్యే ఖర్చును తాను భరించడం ఇష్టంలేని భర్త.. మాటలు, చేతలతో మానసిక వేదనకు గురిచేశాడు.


భర్త నిర్లక్ష్యం.. ఏదొక విషయంలో గొడవలతో కుంగిపోవడంతో ఆమె వ్యాధి మరింత ఎక్కువైనట్లు వైద్యులు వెల్లడించారు. దీంతో ఆమె భర్త విడాకులు కావాలని కోరడంతో అంగీకరించక తప్పని పరిస్థితి ఆమెది. కోర్టు బిడ్డ కస్టడీని కూడా తండ్రికి అప్పగించడంతో ఆమె ఒంటరైంది. అతనిలాంటి క్రూయల్ హార్ట్ వ్యక్తిని ఎప్పుడూ చూడలేదంటూ కన్నీరు పెట్టుకుంది. ఇదంతా ఆమె సోషల్ మీడియాలో పంచుకోవడంతో.. నెటిజన్లు ఆ భర్త తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సీక్రెట్ వెపన్ పేరు బయటపెట్టిన ట్రంప్.. అది ఏం చేస్తుందో తెలిస్తే షాకే!

న్యూస్ డెస్క్, 26 జనవరి (ఇది కద నిజం): అమెరికా ఇటీవల వెనెజువెలా పై దాడి చేసి, ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో దంపతులను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అయితే, ఆ దాడిలో తాము ఒక రహస్య ఆయుధాన్ని వాడామని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఎట్టకేలకు ఆ ఆయుధం పేరును ఆయన ఇవాళ వెల్లడించారు. వెనెజువెలా సైన్యాన్ని నిర్వీర్యం చేసేందుకు తమ బలగాలు 'ది డిస్కాంబోబులేటర్' అనే ఆయుధాన్ని వాడినట్లు ఆయన పేర్కొన్నారు. అమెరికా దళాలు ఆ ఆయుధాన్ని ప్రయోగించగానే ప్రత్యర్థుల ఆయుధాలు పనిచేయలేదని ట్రంప్ తెలిపారు. దీని గురించి మరిన్ని వివరాలు వెల్లడించేందుకు తనకు అనుమతి లేదని ఆయన అన్నారు.

ఓ ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. వెనెజువెలాలో ఉద్రిక్తతలు తలెత్తిన సమయంలో అమెరికా దళాలు ఈ రహస్య ఆయుధాన్ని ప్రయోగించాయని వివరించారు. తాము 'ది డిస్కాంబోబులేటర్' పరికరాన్ని ఆన్ చేయగానే, ప్రత్యర్థి సైన్యం వద్ద ఉన్న ఆయుధాలన్నీ ఒక్కసారిగా మొరాయించాయి. వారి తుపాకులు పనిచేయలేదు, కమ్యూనికేషన్ వ్యవస్థలు స్తంభించిపోయాయి. సైనికులు ఏం జరుగుతుందో అర్థం కాక అయోమయంలో పడిపోయారని వివరించారు. ఈ 'డిస్కాంబోబులేటర్' ఎటువంటి పేలుళ్లు సంభవించకుండా, ప్రాణనష్టం జరగకుండానే శత్రువును లొంగదీసుకోగలదని ట్రంప్ పేర్కొన్నారు. ప్రస్తుతం ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా రక్షణ రంగ నిపుణుల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.

# తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. మీడియా అక్రిడిటేషన్ నిబంధనల్లో సవరణలు


GOVERNMENT OF TELANGANA
ABSTRACT
Information &Public Relations Department - "The Telangana Media Accreditation Rules, 2025" - Amendments- Orders - Issued.
GENERAL ADMINISTRATION (I&PR) DEPARTMENT
G.O. Rt.No.103 Dated:24.01.2026.
Read the following:-
1. G.O. Ms. No. 252, G.A(I&PR) Dept., dt. 22.12.2025.
2. From the Special Commissioner, Information & Public Relations Department., Lr.No.6677/MR/2026 dt.24.01.2026
*****
ORDER:
The following amendments shall be issued to G.O.Ms.No.252 G.A. (I&PR) Dept., dt.22.12.2025.
AMENDMENTS
1. In Rule 4 under clause (M), the following shall be added, namely:
"(M) Media Managements shall earmark a minimum of thirty-three percent (33%) Women for Desk Journalists, which is mandatory. Priority shall also be given to women journalists under accreditation quota."
2. in the Rules, wherever the expression "Media Card" appears, it shall be read as "Accreditation Card".
3. In the Annexure Schedule -A in the Sl.No.1 under the Print Media category, publications having circulation above 2.5 lakh shall be given one additional accreditation card for the Mandal having a population above 1.50 lakh.
4. In the Annexure, Schedule-A in the Sl.No.1 under the Print Media category: the following shall be added.
Publications having circulation above 2.5 lakh shall be given one additional accreditation card in each categories of Sports, Culture, and Films "at State Level".
5.In the Annexure, Schedule-A in the Sl.No.2, the following shall be added "Publications having circulation from 75,001 to 2.5 lakh shall be given one additional accreditation card either in Sports / Culture / Filmscategories, "at the state level"
6.In Rule 3, sub-rule (2), clause (d)(a), the expression "Urdu big newspaper" shall be read as "Urdu Daily Newspaper".
7. In Rule 3, sub-rule (2), clause (d), after category (g), in the constitution of the State Media Accreditation Committee (SMAC), the following categories shall be added, namely:
"(h) The Representative of the Press Club, Hyderabad.
(i) The Representative of Desk Journalist from Big Daily Newspaper."
8. The Special Commissioner, I&PR Department, Hyderabad is requested to take further action in the matter, accordingly.
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
CH. PRIYANKA
E.O.SPECIAL SECRETARY TO GOVERNMENT
To
The Special Commissioner,
Information & Public Relations Department,Hyderabad, Telangana
The Chairman, Media Academy of Telangana State,Hyderabad
(PTO)

న్యూస్ డెస్క్, 26 జనవరి (ఇది కద నిజం): తెలంగాణ ప్రభుత్వం మీడియా అక్రిడిటేషన్ రూల్స్-2025లో పలు కీలక సవరణలు చేస్తూ సోమవారం తాజాగా జీవో నెం.103ను విడుదల చేసింది. ఈ సవరణల ద్వారా అక్రిడిటేషన్ల కేటాయింపులో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు మరికొన్ని నిబంధనలల్లో ప్రభుత్వం మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇక మీడియా యాజమాన్యాలు డెస్క్ జర్నలిస్టుల విభాగంలో కనీసం 33 శాతం మహిళలకు అవకాశం కల్పించడాన్ని తప్పనిసరి చేసింది. అక్రిడిటేషన్ కోటాలో కూడా మహిళా జర్నలిస్టులకు ఫస్ట్ ప్రియారిటీ ఇవ్వాలని స్పష్టం చేసింది. 2.5 లక్షల కంటే ఎక్కువ సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు, 1.50 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న మండలాల్లో అదనంగా ఒక అక్రిడిటేషన్ కార్డు కేటాయించనున్నారు. 2.5 లక్షల సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు స్పోర్ట్స్, కల్చర్, ఫిలిం విభాగాల్లో రాష్ట్ర స్థాయిలో ఒక్కో అదనపు అక్రిడిటేషన్ కార్డును సర్కార్ మంజూరు చేసింది. అదేవిధంగా 75 వేల నుంచి 2.5 లక్షల లోపు సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు స్పోర్ట్స్, కల్చర్, ఫిలిం విభాగాల్లో ఏదో ఒకదానిలో రాష్ట్ర స్థాయిలో ఒక అదనపు కార్డును ఇవ్వనున్నారు.

రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రతినిధితో పాటు పెద్ద దినపత్రికల నుంచి ఒక డెస్క్ జర్నలిస్ట్ ప్రతినిధిని కొత్తగా ఇద్దరు సభ్యులకు చోటు కల్పించనున్నారు. ఇకపై అక్రిడిటేషన్ నిబంధనల్లో ఎక్కడ 'మీడియా కార్డు' అని ఉన్నా దానిని 'అక్రిడిటేషన్ కార్డు'గానే పరిగణించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. గతంలో ఉన్న 'ఉర్దూ బిగ్ న్యూస్ పేపర్' అనే పదాన్ని 'ఉర్దూ డైలీ న్యూస్ పేపర్'గా మారుస్తూ సవరణ చేశారు. ఈ సవరణల మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సీహెచ్ ప్రియాంకకు ప్రభుత్వం దిశానిర్దేశం చేసింది.

# సముద్రంలో మునిగిన ఫెర్రీ.. 13 మంది జలసమాధి, వంద మందికి పైగా గల్లంతు

మొదటి పేజీ తరువాయి

సమాచారం అందుకున్న సహాయక బృందాలు 244 మందిని రక్షించాయి. మిగతా ప్రయాణికులు, సిబ్బంది ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

జాంబోంగా నగరం నుంచి సులు ప్రావిన్స్ లోని జోలో ద్వీపానికి ఫెర్రీ ప్యాసింజర్లతో బయల్దేరగా.. బాసిలన్ ప్రావిన్స్ లోని బలుక్ బలుక్ ద్వీపం సమీపంలో సముద్రంలో మునిగిపోయింది. ప్రమాదంపై సమాచారం అందుకున్న కోస్ట్ గార్డ్ సిబ్బంది, సమీపంలో ఉన్న మత్స్యకారులు, నౌకలు వెంటనే అక్కడికి చేరుని సహాయక చర్యలు చేపట్టి 13 మంది మృతదేహాలను వెలికితీశారు. ఎంతమంది గల్లంతయ్యారన్నదానిపై కచ్చితమైన సమాచారం లేదు. కాగా.. ఫెర్రీ మునిగిపోవడానికి గల కారణాలు తెలియదని, దర్యాప్తు చేస్తున్నామని తీరప్రాంత పోలీసులు, అధికారులు తెలిపారు. పోర్టు నుంచి బయల్దేరే ముందు కోస్ట్ గార్డు తనిఖీల్లో ఎలాంటి ఓవర్ లోడ్ సంకేతాలు లేవని స్పష్టం చేశారు. 1987లో డోనా పాజ్ ఫెర్రీ ప్రమాదంలో 4300 మందికి పైగా మరణించిన ఘటన.. ప్రపంచంలోనే అతిపెద్ద సముద్ర ప్రమాదంగా నిలిచింది.

# విశాఖలో యువకుడి దారుణ హత్య.. మద్యం సీసాలతో కిరాతకంగా పొడిచి..!

న్యూస్ డెస్క్, 26 జనవరి (ఇది కద నిజం): విశాఖలోని పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. శివారు ప్రాంతంలో యువకుడి దారుణ హత్య కలకలం రేపింది. ఈ ఘటన మేఘాద్రి గెడ్డ సమీపంలో చోటు చేసుకుంది. యువకుడిని మద్యం సీసాలతో కిరాతకంగా పొడిచి, మొఖాన్ని ఛిద్రం చేసి పరారయ్యారు నిందితులు. ఆదివారం రాత్రి మేఘాద్రి గెడ్డ వద్ద కొంతమంది యువకులు మందు పార్టీ చేసుకున్నట్లు తెలుస్తుంది. సంఘఘటనా స్థలానికి చేరుకున్న పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడు కళ్యాణ్ చక్రవర్తి (25)గా గుర్తించారు. ప్రస్తుతం పోలీసులు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పాత కక్షల నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు చెప్పారు.

# విరిగిన జెండా కర్ర.. మంత్రి వాకిటి శ్రీహరికి తప్పిన ప్రమాదం

న్యూస్ డెస్క్, 26 జనవరి (ఇది కద నిజం): గణతంత్ర దినోత్సవ వేడుకల వేళ మంత్రి వాకిటి శ్రీహరి కి త్రుటిలో ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే.. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట్ జిల్లా మక్తల్ తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. వేలాది మంది ప్రజలు, విద్యార్థులు, అధికారుల సమక్షంలో మంత్రి జెండాను ఆవిష్కరించేందుకు సిద్ధమయ్యారు. ఆయన జెండాను ఎగురవేయడానికి తాడును లాగుతున్న తరుణంలో, ఆ బరువుకు జెండా కర్ర మధ్యలోకి విరిగి కిందకు పడిపోయింది. అయిత, విరిగిపడిన కర్ర మంత్రి వాకిటి శ్రీహరికి అత్యంత సమీపంలో పడింది. ఆయన అప్రమత్తంగా పక్కకు తప్పుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. అయితే, ఈ హఠాత్పరిణామంతో అక్కడున్న ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది బాధితుడిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.

# కుక్కునూరులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఇది కద నిజం, కుక్కునూరు: 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కుక్కునూరు మండలం వ్యాప్తంగా భారతదేశ మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ముఖ్యంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఈ వేడుకల్లో పాల్గొన్న శ్లోక కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులకు అధికారులు మిఠాయిలను పంపిణీ చేశారు. అదేవిధంగా కుక్కునూరు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, పార్టీ కార్యాలయాలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్లు, ప్రైవేట్ యూనియన్ల ఆధ్వర్యంలోనూ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ గణతంత్ర వేడుకల్లో పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

Registered No : APTEL/25/A0818

ఇది కద నిజం

www.edikadanijam.com

# లంగర్ హౌస్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఇది కద నిజం, హైదరాబాద్: లంగర్ హౌస్‌లోని షెడ్యూల్డ్ కులాల హక్కుల మరియు పరిరక్షణ సంఘం (SCRP Society) ఆధ్వర్యంలో అంబేద్కర్ ప్లే గ్రౌండ్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారు ఎన్. స్వామి, అధ్యక్షులు బోగే వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి తంగడపల్లి శివశంకర్, కోశాధికారి నింగాల వెంకట రావు పాల్గొన్నారు. అలాగే రాకేష్, ఉమాపతి తదితర సభ్యులు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, భారత రాజ్యాంగ విలువలు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనల ప్రాధాన్యతపై ప్రసంగించారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఇది కద నిజం,హైదరాబాద్, జనవరి 26: హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. జూ పార్క్ క్యూరేటర్ శ్రీమతి జె. వసంత (IFS) అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ భవనం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రసంగిస్తూ 1950లో రాజ్యాంగం అమలులోకి వచ్చి భారతదేశం గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిన ఈ రోజు మన దేశ చరిత్రలో అత్యంత కీలకమైనదని కొనియాడారు. ఈ సందర్భంగా జూ సిబ్బంది అందరికీ ఆమె గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

- ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ, గత ఏడాది కాలంలో అత్యుత్తమ సేవలు అందించిన ఉద్యోగులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. క్యూరేటర్ జె. వసంత వారి చేతుల మీదుగా ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేసి సత్కరించారు. ఇలాంటి గుర్తింపు సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో జూ పార్క్ డిప్యూటీ క్యూరేటర్ జె. మురళీధర్, డిప్యూటీ డైరెక్టర్ (వెటర్నరీ) డాక్టర్ ఎం.ఎ. హకీమ్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ రవి కుమార్ పాల్గొన్నారు. వీరితో పాటు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం.ఎ. ఖుద్దూస్, ఏసీలు నజియా తబస్సుమ్, బి. లక్ష్మణ్ మరియు ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పాతగుట్టలో వైభవంగా అధ్యయనోత్సవాలు

**● మూడవ రోజు భక్తుల సందడి**



ఇది కద నిజం,యాదగిరిగుట్ట, జనవరి 26: యాదాద్రి భువనగిరి జిల్లాలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి అనుబంధ ఆలయమైన పాతగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో అధ్యయనోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను అర్చక బృందం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం వేళ స్వామి వారికి పాంచరాత్రాగమ శాస్త్రం ప్రకారం పురప్పాట్టు సేవ, తిరుమంజనం మరియు దివ్య ప్రబంధ సేవాకాలము పూజలను నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారిని ఆలయ తిరు మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తరించారు. సాయంత్రం సమయాన పురప్పాట్టు సేవతో పాటు దివ్య ప్రబంధ సేవాకాలము నిర్వహించారు. అనంతరం ఈ ఉత్సవాల్లో కీలక ఘట్టమైన నమ్మాళ్వార్ పరమపదోత్సవము భక్తుల జయజయధ్వానాల మధ్య అత్యంత భక్తిమయంగా సాగింది. గత మూడు రోజులుగా కన్నుల పండువగా సాగుతున్న ఈ అధ్యయనోత్సవాలు మంగళవారంతో ముగియనున్నాయి. ముగింపు వేడుకల కోసం ఆలయ అధికారులు, అర్చకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఉత్సవాల కారణంగా పాతగుట్ట ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతున్నాయి.



# రుస్తాపూర్, పల్లేపహడ్ గ్రామాల్లో నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న బీర్ల అయిలయ్య



ఇది కద నిజం, భువనగిరి జిల్లా: యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం రుస్తాపూర్, పల్లేపహడ్ గ్రామాల్లో నిర్వహించిన శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, ఆలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలను ఐక్యంగా నిలుపుతాయని పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధితో పాటు గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**● జాతీయ జెండాను ఆవిష్కరించిన ధర్మకర్త**



ఇది కద నిజం, యాదగిరిగుట్ట, జనవరి 26: ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి కొండ పైన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలు, దేశభక్తి చాటుతూ అత్యంత వైభవంగా జరిగాయి. దేవస్థాన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో భాగంగా, తొలుత జాతీయ పతాకానికి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త బి. నరసింహ మూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, త్రివర్ణ పతాకానికి వందనం సమర్పించారు. ఈ వేడుకల్లో దేవస్థాన ఉన్నతాధికారులు, అర్చక బృందం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేవస్థాన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భాస్కర శర్మ, ఈఈ దయాకర్ రెడ్డి, ప్రధాన అర్చకులు బి. సురేంద్ర చార్య, ప్రధాన పురోహితులు శ్రీ సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా సాగింది. దేశానికి రాజ్యాంగం అందించిన హక్కులు, విధులను స్మరించుకుంటూ భక్తుల నడుమ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎస్పీఎఫ్ (ఖాకీ) సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ సీఎస్ఓ శేషగిరి, భద్రతా సిబ్బంది, దేవస్థాన అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కార్వాన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**● జాతీయ జెండాను ఆవిష్కరించిన ఉస్మాన్ అల్ హాజిరి**



ఇది కద నిజం, హైదరాబాద్: దేశానికి గర్వకారణమైన 77వ గణతంత్ర దినోత్సవాన్ని హైదరాబాద్ నగరంలోని కార్వాన్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్వాన్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఉస్మాన్ అల్ హాజిరి ముఖ్యంగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో వేణు గౌడ్, దుర్గాప్రసాద్ తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం దేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణత్యాగాలు చేసిన వీరులను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు, భారత రాజ్యాంగం అందించిన హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు దేశ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. చివరగా ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశం శాంతి, సమృద్ధి వైపు ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.

# యాదగిరిగుట్టలో రోజుకు ఒక రూపాయి పోస్టర్ ఆవిష్కరణ



ఇది కద నిజం,యాదాద్రి భువనగిరి జిల్లా: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం నూతనంగా అందిస్తున్న రోజుకు ఒక రూపాయి ఆర్థిక భరోసా కు సంబంధించిన పోస్టర్ మరియు బాండ్ ఆవిష్కరించారు. ఈ భరోసా వలన యాదాద్రి జిల్లా లో ఫోటో గ్రాఫర్స్ అందరికి ఆర్థిక సహాయం అందుతుంది తన కుటుంబ సభ్యులకు కూడా సహాయ అందించే దిశాగా నిర్ణయించారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భోగ.చంద్రశేఖర్ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్లా.హరిరెడ్డి గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు యమల.అప్పల రెడ్డి గారు, జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని.గణేష్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు చాట్లపల్లి.సిద్దు గారు, పందిరి రమేష్ గారు, జిల్లా PRO భేతి రవి కుమార్ గారు, రామన్నపేట PRO భాషమల్ల సంతోష్ కుమార్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రే.శ్యామ్ గారు, ప్రధాన కార్యదర్శి కందోజు.రవి కిరణ్ గారు, భోగ.శేఖర్, సంతోష్, స్వామి నాయక్, యాదగిరిగుట్ట మండల ఫోటోగ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే మన రాజ్యాంగం అత్యంత గొప్పది

**● బీజేపీ మండల అధ్యక్షులు సంగీతం చంద్రకాంత్**




ఇది కద నిజం,నవాబుపేట్: మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ (బిజెపి) కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు సంగీతం చంద్రకాంత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా చంద్రకాంత్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన, గొప్ప రాజ్యాంగం మన భారతదేశానిదని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన రూపొందించిన ఈ రాజ్యాంగం వల్లనే బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, సమాన హక్కులు లభించాయని తెలిపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులు, సరిహద్దుల్లో కాపలా కాస్తున్న సైనికుల వల్లే మనం నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నామని ఆయన గుర్తు చేశారు. అయితే, స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు గడుస్తున్నా దేశంలో పేదరికం, నిరుద్యోగం, రైతు ఆత్మహత్యలు, మహిళలపై అకృత్యాలు కొనసాగడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశాన్ని పీడిస్తున్న ఈ సమస్యలను అధిగమించడానికి ప్రతి ఒక్కరూ ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, దుర్గయ్య, సురేష్, పి.మధుసూదన్ రెడ్డి, మానయ్య మరియు సీనియర్ నాయకులు రాములు, నర్సింలు, పి. శ్రీనివాస్ రెడ్డి, విజయ్, మణికంఠ రెడ్డి, అయ్యప్ప, తిరుపతి, సందీప్, నాగరాజు, పరమా రెడ్డి, రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే వేడుకల్లో ఆదర్శంగా నిలిచిన రెడ్ల సంక్షేమ సంఘం

**● పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కుల పంపిణీ**



ఇది కద నిజం,యాదగిరిగుట్ట, జనవరి 26: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో రెడ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడు పన్నాల పర్వతాల రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం, రాజ్యాంగ రూపకల్పన కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు.

- సేవా దృక్పథంతో స్కాలర్‌షిప్‌ల పంపిణీ

జెండా ఆవిష్కరణ అనంతరం, సంఘం తరపున సామాజిక బాధ్యతగా పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కులను అందజేశారు. ఆర్థికంగా వెనుకబడినప్పటికీ, చదువులో ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా యాదగిరిగుట్ట రెడ్ల సంక్షేమ సంఘం ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, ఎంతోమంది విద్యార్థుల ఉన్నత చదువులకు అండగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తం రెడ్డి, కోశాధికారి బి. రాజశేఖర్ రెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేవలం పండుగలను జరుపుకోవడమే కాకుండా, సమాజంలోని పేద వర్గాలకు సాయం చేయడంలో తమ సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.

# యాదగిరిగుట్టలో భక్తుల సందడి

**● వరుస సెలవులతో పోటెత్తిన క్షేత్రం**



ఇది కద నిజం,యాదగిరిగుట్ట, జనవరి 26: యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. వరుస సెలవులు కావడంతో రాష్ట్రం నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో కొండ పైన, కింద భారీగా రద్దీ నెలకొంది. స్వామి వారి దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో వేచి ఉండటంతో ఆలయ ప్రాంగణమంతా భక్తుల సందడితో కిటకిటలాడుతోంది. భక్తుల రద్దీ దృష్ట్యా స్వామి వారి దర్శనానికి సమయం పట్టింది. ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం పడగా, ప్రత్యేక ప్రవేశ దర్శనం (Special Entry) కోసం గంట సమయం పట్టింది. దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. భక్తులు స్వామి వారికి నిర్వహించే నిత్య పూజలు, ఆర్జిత సేవల్లో పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. స్వామి వారి నిత్య కల్యాణ వేదిక, లడ్డూ ప్రసాద కౌంటర్లు, సత్యనారాయణ స్వామి వ్రత మండపం భక్తులతో రద్దీగా మారాయి. కొండ కింద ఉన్న కల్యాణ కట్ట, లక్ష్మీ పుష్కరిణి వద్ద భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి కొండపైకి చేరుకుంటున్నారు. వాహనాల పార్కింగ్ ప్రాంతం కూడా వాహనాలతో నిండిపోయింది.

# స్పెల్ బీలో సత్తా చాటిన రిషికకు గ్రామస్థుల సత్కారం




ఇది కద నిజం, కుక్కునూరు: రాష్ట్ర స్థాయి స్పెల్ బీ కాంపిటీషన్‌లో అద్భుతమైన ప్రతిభను కనబరిచిరిన నడిపింటి రిషికను పలువురు రాజకీయ నాయకులు సన్మానించారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పెదరాయిగూడెం ఎంపీయూపీఎస్ పాఠశాలలో అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రిషికను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్బారావు శర్మతో పాటు పలువురు గ్రామ పెద్దలు సత్కరించారు. అలాగే, డిస్ట్రిక్ట్ లెవెల్‌లో కూడా స్పెల్ బీలో ప్రతిభ కనబరిచిన సర్వా రాణి, పల్లెల నిత్వికను కూడా అభినందించారు. ఇదే కార్యక్రమంలో విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీస్తోన్న పెదరాయిగూడెం ఎంపీయూపీఎస్ ఇంగ్లీష్ టీచర్ అక్కమ్మను, హెడ్ మాస్టర్‌ను సైతం అతిథులు, గ్రామస్థులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రిషిక కుటుంబ సభ్యులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# చిట్టిగిద్దాలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**● రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ విధేయత కలిగి ఉండాలి - సర్పంచ్ శ్రీధర్ రావు**




ఇది కద నిజం,చిట్టిగిద్ద: మండల పరిధిలోని చిట్టిగిద్దా గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోతురాజు శ్రీధర్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీధర్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, మనల్ని మనం పాలించుకోవడానికి అవసరమైన రాజ్యాంగం 1950 జనవరి 26 నుండే అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో సుమారు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు కష్టపడి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులే ప్రతి భారతీయుడికి రక్షణ కవచాలని ఆయన తెలిపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ, రాజ్యాంగం పట్ల విధేయత కలిగి ఉండి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
మంగళవారం 27-01-2026

# యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

**● జిల్లా ప్రగతిని వివరించిన కలెక్టర్ హనుమంతరావు**




ఇది కద నిజం, భువనగిరి, జనవరి 26: యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ప్రధాన వేడుకల్లో కలెక్టర్ పాల్గొని పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ, జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే లక్ష్యంగా అధికార యంత్రాంగం పనిచేస్తోందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో సుమారు 1.97 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, గృహజ్యోతి పథకం కింద 1.50 లక్షల మందికి జీరో బిల్లులు అందుతున్నాయని పేర్కొన్నారు. అలాగే రైతు భరోసా, రుణమాఫీ పథకాల ద్వారా జిల్లా రైతులకు భారీగా ఆర్థిక వెసులుబాటు కలిగిందని, గంధమల్ల జలాశయం వంటి ప్రాజెక్టులతో సాగునీటి రంగాన్ని బలోపేతం చేస్తున్నామని వివరించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం అర్హులైన దివ్యాంగులకు బ్యాటరీ వాహనాలు, ల్యాప్‌టాప్‌లు మరియు వీల్‌చైర్లను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎస్పీ అక్షాంష్ యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# దూద బౌలిలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**● జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ మేరాజ్**




ఇది కద నిజం,హైదరాబాద్: నగరంలోని దూద బౌలి ప్రాంతంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక గాంధీ బొమ్మ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో దూద బౌలి కార్పొరేటర్ మేరాజ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకానికి వందనం సమర్పించి, పరిసర ప్రాంత ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో శ్రీ వెంకటేశ్వర దేవాలయం ఫౌండర్ శ్రీనివాస్, దేవాలయ కేర్ టేకర్ అంచి రాజేందర్ పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం దేశ స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పించారు. మహనీయుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. చివరగా కార్పొరేటర్ మాట్లాడుతూ మన దేశం శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ, దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొనడంతో గాంధీ బొమ్మ పరిసర ప్రాంతాల్లో దేశభక్తి ఉప్పొంగింది.

# కొండ పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



ఇది కద నిజం,సిద్దిపేట: సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డెప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ సోమవారం గజ్వేల్ నియోజకవర్గంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండ పోచమ్మ దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ దంపతులకు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ గారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలతో రాష్ట్రం వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆయన కుటుంబ సభ్యులతో పాటు ముఖ్య అనుచరులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# హైదర్‌గూడలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**● జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ సంగీత**



ఇది కద నిజం,అత్తాపూర్: 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదర్‌గూడలోని గాంధీ విగ్రహం వద్ద గణతంత్ర వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ వేడుకల్లో వివిధ పార్టీల నాయకులు సుభాష్ రెడ్డి, రామేశ్వరరావు, కొమరయ్య, మల్లారెడ్డి, శేఖర్ రెడ్డి, రమేష్, సుధాకర్ రెడ్డి, కాడెం సుధాకర్, మహేందర్, వెంకటేష్, విజయ్, విద్యాసాగర్, సోమారం రవీందర్ తదితరులు పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం మరియు రాజ్యాంగ రచన కోసం కృషి చేసిన మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో హైదర్‌గూడ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్పొరేటర్ సంగీత మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే, దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని పిలుపునిచ్చారు.

# పరిగిలో ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ

**● 8వ వార్డు మహిళలకు అందజేత**




ఇది కద నిజం, పరిగి, జనవరి 26: పరిగి మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో మహిళా సంఘాల సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరా మహిళా శక్తి' పథకంలో భాగంగా ఇందిరమ్మ చీరలను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరలను అందజేశారు. ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ పవార్, పట్టణ నాయకులు ఘనమోని శ్రీనివాస్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సిద్ధు రాజు, లక్ష్మమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నాయకులు ఈ సందర్భంగా కోరారు. చీరల పంపిణీ కార్యక్రమంతో 8వ వార్డులోని మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలకు ప్రజాప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# పరిగిలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**● క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



ఇది కద నిజం,పరిగి, జనవరి 26: పరిగి పట్టణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి చాటుతూ ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అందరితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి, జెండాకు వందనం సమర్పించారు. ఈ వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి అసువులు బాసిన అమరవీరులను స్మరించుకుంటూ, వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వీరితో పాటు పోలీసు సిబ్బంది మరియు పత్రికా ప్రతినిధులు కూడా హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# త్వరలో తెలంగాణలో జై స్వరాజ్ పార్టీ మహారథ యాత్ర

**గణతంత్రమంటే "మన రాజ్యం మనం ఏలడమే"**

**జెండా పండుగ వేడుకల్లో కేఎస్ఆర్ గౌడ వెల్లడి**



ఇది కద నిజం:తెలంగాణ రాష్ట్రంలో త్వరలో తాను మహా రథయాత్ర నిర్వహించనున్నట్లు జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ వెల్లడించారు. తెలంగాణలో ప్రతి పల్లెకు వెళ్లి జనం హృదయ గోసను ప్రత్యక్షంగా తెలుసుకుని, తెలంగాణలో నిజమైన గణతంత్ర రాజ్యాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. ఈ రోజు హైదరాబాద్లోని మౌలాలి హౌసింగ్ బోర్డు కాలనీలోని కైలాసగిరి కమాన్ చౌరస్తాలో జై స్వరాజ్ పార్టీ, జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ సంయుక్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాయి. జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర నాయకుడు ఇంజ గణేష్ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో కేఎస్ఆర్ గౌడ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గణతంత్ర అంటే మన రాజ్యం మనం ఏలడం అని, కానీ ఈ డెబ్బై ఆరేళ్ల కాలంలో ఇంకా విద్యా, వైద్యం, ఉపాధి, నివాసం, ఆత్మ గౌరవం వంటి మౌలిక అంశాల కల్పన జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని కుటుంబాల వ్యక్తులే దేశ సంపదను చెరబట్టి అనుభవిస్తున్నారని, దీనికి అవినీతి రాజకీయ నాయకులు వత్తాసు పలుకుతున్నారని కేఎస్ఆర్ గౌడ అన్నారు. దేశంలో నేడు పరివర్తన రాజకీయాలకు నాంది పలకాల్సిన సమయం ఆసన్నమైందని, దానికి జై స్వరాజ్ పార్టీ దిశానిర్దేశం చేస్తుందని, తెలంగాణ రాష్ట్రం నుంచే నూతన తరానికి కొత్త రాజకీయాలను అందించే ప్రక్రియ చేపట్టామని ఆయన చెప్పారు. త్వరలో తాను తెలంగాణలో మహా రథయాత్ర నిర్వహించనున్నట్లు, దానికి సంబంధించిన రూట్ మ్యాప్ సిద్ధం అవుతోందని వెల్లడించారు. ఈలోగా ప్రతి వర్గానికి చెందిన ఆలోచనాపరులు, దేశభక్తులు మేధావులు, విద్యావంతులను కలిసి వారి అనుభవాలను స్వీకరిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర నాయకులు మాటూరి కృష్ణ మోహన్, తప్పెట్ల జయరాజ్, మంతపురం శ్రీనివాస్, నవీన్, బాలయ్య, శ్రీశైలం, అంజయ్య, ప్రవీణ్, ఇంజ ప్రవళిక, వెంకటమ్మ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడను ఇంజ గణేష్ కూతురు ఇంజ ప్రవళిక సాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా సంఘాలకు రూ.109 కోట్ల బ్యాంక్ లింకేజీ చెక్కుల పంపిణీ



ఇది కద నిజం,హైదరాబాద్: నగరంలోని జీహెచ్ఎంసీ (GHMC) ప్రధాన కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్ మరియు కమిషనర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో భాగంగా మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ, మూసాపేట మరియు కూకట్‌పల్లి సర్కిళ్ల పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు భారీ స్థాయిలో బ్యాంక్ లింకేజీ చెక్కులను పంపిణీ చేశారు. యూసీడీ అదనపు కమిషనర్ పంకజ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. మొత్తం రూ.109.80 కోట్ల విలువైన చెక్కులను మహిళా సమాఖ్య సభ్యులకు అందజేశారు. ఇందులో భాగంగా మూసాపేట సర్కిల్‌లోని 316 స్వయం సహాయక సంఘాలకు రూ.48.86 కోట్లు, కూకట్‌పల్లి సర్కిల్‌లోని 391 స్వయం సహాయక సంఘాలకు రూ.60.94 కోట్ల నిధులను బ్యాంక్ లింకేజీ కింద అందజేశారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ మైక్రో సేట్ బ్రాంచ్ మేనేజర్ ఐ.వి.ఎస్ సోమరాజు, మూసాపేట సర్కిల్ సీవో మురళి పాల్గొన్నారు. వీరితో పాటు పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాధిక, కార్యదర్శి సులక్షణ, కోశాధికారి అనిత మరియు ఇతర మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవం వేళ తమకు ఈ ఆర్థిక తోడ్పాటు అందడం పట్ల మహిళా సంఘాల సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# కార్యకర్త పాడె మోసిన టీడీపీ మండల అధ్యక్షుడు



ఇది కద నిజం, కుక్కునూరు: మండల పరిధిలోని గొమ్ముగూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త పొదిళ్ల సత్యం అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ముళిశెట్టి నాగేశ్వర్రావు (నాగు), కుక్కునూరు పంచాయతీ ఉప సర్పంచ్ పిచ్చుక రాజు, సీనియర్ నాయకులు కోటిగిరి సత్యనారాయణతో కలిసి సోమవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం సత్యం మృతదేహంపై పార్టీ జెండా కప్పి, అంతమయాత్రలో పాల్గొని పాడె మోశారు. వారి వెంట టీడీపీ నాయకులు, మధుర వెంకటరమణ, బొల్లు కృష్ణార్జునరావు, శకపల్లి చంద్రావు, పాదం రాము, రమణరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# కుక్కునూరు అధికారులు, ఉద్యోగుల సేవలకు గుర్తింపు



ఇది కద నిజం, కుక్కునూరు: విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన మండలానికి చెందిన పలువురు అధికారులను, ఉద్యోగులను జిల్లా అధికారులు అభినందించారు. సోమవారం ఏలూరులో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వారికి జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ప్రశంసాపత్రాలు అందించారు. ఇందులో భాగంగా కుక్కునూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) రమేష్ బాబు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవల పత్రాన్ని అందుకున్నారు. అలాగే, ఉత్తమ మండల వ్యవసాయ అధికారిగా రెంటపల్లి బాలాజీ సైతం ప్రశంసాపత్రం తీసుకున్నారు. వీరితో పాటు వెలేరు కేజీబీవీ పాఠశాలలో అకౌంటెంట్‌గా పని చేస్తున్న రమాదేవిని కూడా జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ప్రశంసాపత్రంతో అభినందించారు. విద్యుత్ విభాగంలో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ చేతుల మీదుగా కుక్కునూరు మండలానికి చెందిన మహ్మద్ ముజాహిద్, వెంకన్నబాబు ఉత్తమ లైన్‌మెన్లుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. వీరితో పాటు మరికొందరు అధికారులు, ఉద్యోగులు సైతం ఉత్తమ సేవా పత్రాలను దక్కించుకున్నారు. వీరందరిపై మండల ప్రజలు, రాజకీయ నాయకులు, తోటి అధికారులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# పులుమామిడిలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**● జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ నరసింహులు**



ఇది కద నిజం, పులుమామిడి: మండల పరిధిలోని పులుమామిడి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి చాటుతూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ డి. నరసింహులు, ఉప సర్పంచ్ బి. నాగిరెడ్డి కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ఈ వేడుకల్లో గ్రామస్తులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరసింహులు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో గణతంత్ర దినోత్సవం అత్యంత కీలకమైన రోజని పేర్కొన్నారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, మన దేశానికి సొంత రాజ్యాంగం లేని లోటును డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పడిన ముసాయిదా కమిటీ తీర్చిందని గుర్తు చేశారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లనే నేడు మనమందరం సమాన హక్కులతో జీవిస్తున్నామని సర్పంచ్ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ నితిన్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ సుధాకర్, వార్డు సభ్యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.